సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 19, డిసెంబర్ 2023 పేజీలు - 8

# 20 యేండ్లు ఒక లెక్కా... ఇప్పుడు ఒక లెక్కా

- అక్రమ ఇసుక దందా, బెల్టు షాపుల ఆట కట్టిస్తా
- గంజాయి రవాణా వాడకం పై ఉక్కుపాదం
- మూడేళ్లలో ఎస్ఎల్‌బీసీ సొరంగం, ఆరు మాసాల్లో బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు పూర్తి చేయిస్తా
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

*నల్లగొండ జిల్లా బ్యూరో*

తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలనపోయి మళ్లీ ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా సోమవారం నల్లగొండ వచ్చిన సందర్భంగా మర్రిగూడ బైపాస్ వద్ద కాంగ్రెస్ పార్టీ శేణులు, అభిమానులు, ప్రజలు డప్పు చప్పులు, బాణాసంచాతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెలికాప్టర్ నుంచి ర్యాలీలో ఉన్న మంత్రికి పూల వర్షం కురిపించారు. అక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ శేణులు ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. గజమాలతో మంత్రికి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య తెలంగాణ రాష్ట్రం వచ్చినందున పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. ప్రతి పేదవాడి గుండెల్లో కన్నీళ్లు రాకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నల్లగొండలో రౌడీయిజం, భూ కబ్జాలు, అక్రమ ఇసుక దందా కొనసాగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో ఇక అలాంటి వాటికి చోటు ఉండదని స్పష్టం చేశారు. నల్లగొండలో గుండాయిజం, రౌడీయిజం లేకుండా చేస్తానని అన్నారు. అక్రమ ఇసుక దందా, బెల్ట్ షాపులను లేకుండా చేస్తానని తెలిపారు. గంజాయి సరఫరా వాడకంపై ఉక్కు పాదం మోపుతామని పేర్కొన్నారు.నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తానని అన్నారు. నల్లగొండ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. రోడ్లన్నింటినీ పూర్తిగా బాగు చేయిస్తానని అన్నారు. మూడేళ్లలో ఎస్ఎల్బీసీ సొరంగం, ఆరు మాసాల్లో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పనులను పూర్తి చేయిస్తానని చెప్పారు. వచ్చే ఆరు మాసాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుడతానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలలో రెండు గ్యారెంటీ అమలు చేశామని పేర్కొన్నారు. డిసెంబర్ 28న కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని మరో రెండు పథకాలను ప్రారంభిస్తామని మంత్రి అన్నారు. ఇప్పుడు ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వరకు ఉచితంగా ట్రీట్మెంట్ తీసుకునేలా ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ప్రారంభించిన ఉచిత బస్సు ప్రయాణంతో మిగతా 2లో







# సంక్రాంతిలోపు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ప్రారంభం

రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





*నల్లగొండ జిల్లా బ్యూరో*

తెలంగాణ రాష్ట్రంలో అందరి దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ఆశలు, ఆలోచనల కనుగుణంగా అద్భుత పరిపాలన అందిస్తామని, ప్రతి నిమిషాన్ని, ప్రజల మంచి కోసం వినియోగిస్తామని, రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నకిరేకల శాసనసభ్యులుగా గెలిపొందిన వేముల వీరేశం విజయోత్సవ ర్యాలీని నకిరేకల్ మిగతా 2లో

# వివిధ శాఖల అధికారులతో... మంత్రి సమీక్ష సమావేశం







*నల్లగొండ జిల్లా బ్యూరో*

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, పౌర సరఫరాల శాఖ, మున్సిపాలిటీ శాఖల పై సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. హాజరైన ఎం.ఎల్.సి.నర్సిరెడ్డి, జడ్.పి.చైర్మన్ బండ నరేందరర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, తుంగతుర్తి శాసన సభ్యులు ఎం. శామ్యూల్, నాగార్జున సాగర్ సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసన సభ్యులు బాలూ నాయక్, మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఇంజనీర్ శాఖల ఇన్ చీఫ్‌లు,ఎస్.ఈలు, ఈ.ఈ.లు. అధికారులంతా స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి సమావేశం నిర్వహించి మిషన్ భగీరథ నీటి సరఫరా సమస్యలు తీర్చాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మిగతా 2లో

## కొత్త గవర్నమెంట్ ఏర్పడ్డ మరుక్షణమే

# ఆటో డ్రైవర్ల జీవితాలను రోడ్డు మీద పడేసిన కాంగ్రెస్





నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్ః నేరేడుచర్ల ఆటో డ్రైవర్లకి బహుజన సమాజ్ పార్టీ హుజూర్‌నగర్ ఇన్చార్జ్ రాపోల్ నవీన్ సంఘీభావం తెలియజేశారు. ఆటో కార్మికులకు జీవన భృతి 15 వేల రూపాయలు తక్షణమే చెల్లించాలని చెయ్యని పక్షంలో మీరు అనుకున్నటువంటి మీ ప్రజా పరిపాలన్నీ వెను వెంటనే ఎండగడతామని బహుజన సమాజ్ పార్టీ హుజూర్‌నగర్ ఇన్చార్జి రాపోల్ నవీన్ అన్నారు. నేరేడుచర్ల, పాలవకీడు, గరిడేపల్లి మండలాల ఆటో యూనియన్ డ్రైవర్స్ భారీగా ర్యాలీ తీసి నేరేడుచర్ల చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు బస్సు ఫ్రీ ఇవ్వడం వల్ల రోడ్డున పడ్డ ఆటో వర్కర్లు. బస్సు ఫ్రీఇవ్వడం వల్ల ఆటోలు నడవక ఫైనాన్స్ కట్టలేక పిల్లలకు బడి ఫీజులు కట్టలేక ఎంతో నరకయాతన పడుతున్నామని కుటుంబం పోషించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆటో కార్మికులని ఆదుకోవాలని అన్నారు. వెంటనే ఫ్రీ బస్సుని రద్దు చేయాలని ఎన్నో రకాలుగా కుటుంబ ఆర్థిక పరిస్థితులు ఇబ్బందులకు గురవుతున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని జీవన ఉపాధి కోల్పోయామని ఆటో యూనియన్ ప్రతి ఒక్క ఆటో వర్కర్స్‌కి జీవన భృతి 15 వేల ఆర్థిక సాయం ప్రతి ఆటో డ్రైవర్ కి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఆటో ఫైనాన్స్ టాక్సీలు ఆ ఖర్చులు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాలని అదేవిధంగా అర్హులైన వారందరికీ ఆర్టీసీలో స్థానం కల్పించాలని డ్రైవర్స్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ ఆఫీస్ జాన్పాడు రోడ్డు మిర్యాలగూడ రోడ్ యూనియన్ అధ్యక్షులు కార్యదర్శులు జొన్నగట్ల వెంకన్న, కొప్పు శ్రీను, సురేష్ మేకపోతుల, కాశి పంగ శ్రీను, ఈ కృష్ణ తదితరుల పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్‌గా నూక కిశోర్ యాదవ్



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : శాలిగౌరారం మండలం పెర్క కొండారం గ్రామానికి చెందిన నూక కిశోర్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్‌గా ఎంపిక య్యారు. కిశోర్‌యాదవ్ గ్రాడ్యు యేట్ విద్య వరకు నకిరేకల్‌లో, హైద్రాబాద్ టీకేఆర్ కళాశాలలో ఎంబీఎ విద్య, మహాత్మా గాంధీ యూనివర్సిటి లో లా విద్యను పూర్తి చేశారు. అనంతరం ఆల్‌ఇండియా బార్ కౌన్సిల్ ప్రవేశ పరిక్ష రాసి బార్ కౌన్సిల్ వెంబర్‌గా ఎన్నికైనారు. ఈ సందర్భంగా కిశోర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద ప్రజలకు న్యాయ వ్యవ స్థలపై సరైన అవగాహన లేక చిన్న చిన్న తప్పులకే అన్యాయాలకు గురవుతున్నారని అలాంటి వారికి న్యాయ వ్యవస్థలపై తవగాహన కలిగించి న్యాయం అందించడమే తన కర్తవ్యమని పేర్కొన్నారు. తన ఉన్నతికి సహకరించిన గురువులకు, తల్లి దండ్రులకు స్నేహితులకు కృత జ్ఞతలు తెలిపారు.

# 20 యేండ్లు ఒక లెక్కా... ఇప్పుడు ఒక లెక్కా

*(మొదటిపేజీ తరువాయి)*

ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అభి వృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ జడ్పిటీసీ వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్దే సుమన్, తిప్పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జూకూరి రమేష్, తిప్పర్తి జడ్పిటిసి పాశం రాంరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, సూరెడ్డి సరస్వతి, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివిధ శాఖల అధికారులతో... మంత్రి సమీక్ష సమావేశం

*(మొదటిపేజీ తరువాయి)*

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో నీటి కల్తీపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధి కారులను ఆదేశించిన మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. గత పాలకుల్లాగా మే మిమ్మల్ని ఇబ్బందులు పెట్టే పాలకులం కాదు... మనమంతా కలిసి పనిచేసి ప్రజలకి మంచి సౌకర్యాలు కల్పించాలని మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. జిల్లాలో విద్యుత్ సమస్యలు ఉండకూడదు. సబ్‌స్టేషన్ల ఏర్పాటు, విస్తరణ కోసం టెండర్లు పిలిచి పనులు చేయకపోవడం పట్ల అధికారులని వివరణ కోరిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. కరెంట్ షాక్‌తో మరిణించిన 32 మందికి కంపెన్సేషన్ ఇప్పటికి ఇవ్వకపో వడం బాధాకరం...వెంటనే చర్యలు చేపట్టి వారికి కంపెన్సేషన్ (నష్టపరిహారం) ఇవ్వాలని విద్యుత్ అధికారులను ఆదేశించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.


# సంక్రాంతిలోపు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ప్రారంభం

*(మొదటిపేజీ తరువాయి)*

పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాక మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ బత్తుల లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తెలం గాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు దైద రవీందర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, నకిరేకల్ మండల యం.పి.పి బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్, నియోజకవర్గ వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు. సంక్రాంతి లోపు గృహ నిర్మాణ పాలసీ రూపొందించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రారంభిస్తామని ఆయన అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటామని, ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటామని, కుటుంబాలలో సభ్యునిగా, ఇందిరమ్మ పరిపాలన నిదర్శనంగా తీర్పు ఇచ్చిన ప్రజలకు పరిపాలన అందిస్తామని అన్నారు. ప్రతి మారుమూల ప్రాంతంలో ఉన్న ప్రజల కష్టాలు పరిష్కరిస్తామని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు చిత్తశుద్ధితో పేద వారి చెంతకు చేర్చే విధంగా అమలు చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలు అమలు చేశామని, పేద వారి కల నెరవేచ్చే విధంగా చెప్పిన ప్రతి అంశం ప్రభుత్వం వంద శాతం అమలు చేస్తుందని ఆయన అన్నారు. రాబోయే 15 రోజుల్లో డ్రగ్స్ మాఫియా ను తెలంగాణ రాష్ట్రం నుంచి పారద్రోలే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సన్మానించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి అయ్యాక సోమవారం తొలిసారి సొంత జిల్లాకి వెళ్తుండడంతో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి చేసేలా చూడాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి చైర్మన్ వెన్ రెడ్డి రాజు విన్నవించడంతో, వెంటనే స్పందించిన మంత్రి కచ్చితంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ నీ ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేసిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు.



# ఘనంగా శ్రీ అంకాలమ్మ గోపయ్య, లక్ష్మీ తిరుపతమ్మ విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో శ్రీ అంకాలమ్మ గోపయ్య, లక్ష్మీ తిరుపతమ్మల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వేద పండితుల నడుమ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవత మూర్తులను గ్రామ పురవీధులలో ఉయ్యాలలు ఊగుతూ కోలాటాలు వేస్తూ భజనలు చేస్తూ ఊరేగింపు నిర్వహించిన అనంతరం విగ్రహాల ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో విగ్రహ దాతలు పాండవుల లింగయ్య పాండవుల శంకర్, స్థల దాత కరెడ్ల నర్సిరెడ్డి శంకరమ్మ, ఫర్నిచర్ దాత తూటి రామ నర్సిరెడ్డి ఉమలు, జిల్లా నాయకులు నడిపెల్లి ఉపేందర్ రావ్,గ్రామ పెద్దలు గుర్రం మల్లారెడ్డి, రొంపెల్లి గంగారెడ్డి, యాట వెంకన్న,పిల్లలమర్రి అశోక్, గుర్రం సంపత్ రెడ్డి, కరెడ్ల లక్ష్మారెడ్డి, నవీన్ రెడ్డి, రాచకొండ అయోధ్య,ఇండ్ల వెంకన్న, సమ్మెట మహేష్ గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## వాస్తవ సాగుదారులకే రైతుబంధు అందించాలి



నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ ః గ్రామీణ ప్రాంతాల్లో కేవలం వ్యవసాయాన్ని మాత్రమే నమ్ముకొని జీవిస్తున్న రైతులకే రైతుబంధు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు ఆయన నేరేడుచర్లలో సిపిఐ నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటి 43 లక్షల ఎకరాల భూమికి ప్రతి ఆరు నెలలకు ఒకసారి 7వేల కోట్ల 15లక్షల రూపాయలు అవుతుందని, నిజానికి సాగుకు యోగ్యమైన భూమి కేవలం 53 లక్షల 51 వేల ఎకరాలు మాత్రమే అని ఇందుకు కేవలం 2 వేల కోట్ల 67 లక్షల మాత్రమే ఖర్చు అవుతుంని దున్నేవానికి రైతు బంధం పథకం వర్తించేట్లుగా తీసుకుంటే దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదా అవుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారికి రైతుబంధు వందలాది ఎకరాల్లో ఫామ్ హౌస్ నిర్మించుకొని, విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారని వారందరికీ రైతుబంధు నిలిపివేయాలని, వ్యవసాయం చేయకుండా, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న భూములను కౌలుకిచ్చుకొని పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లిన వారికి కూడా రైతుబంధను ఇవ్వకుండా అట్టి పొలాన్ని కౌలు చేస్తున్న కౌలు రైతుకు రైతుబంధు పథకాని వర్తింపజేయాలని, నూతనంగా ఏర్పడ్డ కొత్త ప్రభుత్వం మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారని నమ్మి ఓట్లేసిన ప్రజల ఆశలను ఒమ్ము చేయకుండా ప్రస్తుత పాలకులు బాధ్యత గుర్తెరిగి ప్రవర్తించాలని ఆయన కోరారు. ఆయన వెంట మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను పాల్గొన్నారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆర్దిక సహాయం



భువనగిరిటౌన్, మేజర్ న్యూస్ ః మాదిగ మహిళ సమఖ్య మండల నాయకురాలు కొండమడుగు అండాలు మాదిగ తల్లి బర లక్ష్మమ్మ అనారోగ్య కారణాలతో మరణించడంతో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి భువనగిరి నియోజకవర్గ కమీటి ఆద్వర్యంలో రూ॥5వేల ఆర్థిక సహాయంను అందించారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కోర్ కమీటి సభ్యులు చిలుకమారి గణేష్ మాదిగ,మహిళ అధ్యక్షురాలు సురపంగ సుగణ,నాయకులు సిలువేరు జంగమ్మ,చింతల శంకర్ తదితరులు పాల్గోన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణంలో బూర నర్సయ్య గౌడ్



భువనగిరిటౌన్, మేజర్ న్యూస్ ః నార్కట్‌పల్లి మండల పరిదిలోని చెరువుగట్టు గ్రామములో నిర్వహించిన శ్రీ వల్లీ సేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంనకు హజరై, గ్రామస్థులు ఆద్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమమును భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ ప్రారంబించినారు.వీరి వెంట పలువురు నాయకులు,భక్తులు పాల్గోన్నారు.

## రెండు కార్లు ఢీ పలువురికి గాయాలు




యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి వెళ్లే ఘాట్ రోడ్లో రెండో నెంబరు మూలమలుపులో రెండు కార్లు ఢీ పలువురికి 4గురికి స్వల్ప గాయాలు ఒకరికి తీవ్రంగా గాయాలు గాయాలైన వారిని స్థానిక భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## సిపిఎం సీనియర్ నాయకులు నారగాని నారాయణ మృతి పార్టీకి తీరని లోటు



మునగాల,మేజర్‌న్యూస్:సిపిఎం సీనియర్ నాయకులు నారగాని నారాయణ మృతి పార్టీకీ తీరని లోటు అని ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం మునగాల మండల కేంద్రం లో అనారోగ్యం తో మృతి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు నారగాని నారాయణ మృత దేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు.నారాయణ గీత కార్మిక సంఘం నాయకునిగా, సిపిఎం పార్టీ పక్షాన పేదల కోసం ఆనే ఓరాటాలు చేసారని ఆయన సేవలను స్మరించారు.నారాయణ ఆశయాలను సాధించాలన్నారు.నారాయణ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈకార్యక్రమం లో పార్టీ నాయకులు కిన్నెర వెంకన్న,కోదాటి రామ చంద్రు,గడ్డం వెంకన్న,దేవరం శ్యామ్ సుందర్ రెడ్డి, గడ్డం వినోద్,దేవరం శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా జంట నాగులకు పంచామృతాభిషేకాలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : సోమవారం సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ పార్వతీ సమేత శంభులింగేశ్వర స్వామి ఆలయంలో గురుస్వాములు లింగారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య స్వాముల ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య స్వామికి, జంటనాగులకు పంచామృతాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామికి కుంకుమార్చన, పుష్పార్చన, పాలాభిషేకాలు, పంచామృతాభిషేకాలు, అంగపూజ, అష్టోత్తర శతనామావళి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ప్రసాదించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ స్వాములు తీగల శ్రీనివాసరెడ్డి, కల్లెం శంబారెడ్డి, నాగం సుధీర్ రెడ్డి, కల్లెం మధు రెడ్డి, మహేష్, గొడుగు స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన ఉగ్గిడి గంగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గ్రామ సర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కేజీల బియ్యం నాయకులు పన్నాల సైదిరెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గురవయ్య, శ్రీనివాస్ మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా దళితుల భూమిని లాక్కోవడం తగదు

### మాల మహానాడు నాయకులు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలో పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో ఎస్సీల భూములను అన్యాక్రాంతంగా భూములను రిజిస్ట్రేషన్ చేయించుకొని అక్రమంగా లాక్కునే ప్రయత్నం జరుగుతుందని ఇది తగదంటూ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు యేకుల సురేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, నియోజకవర్గ అధ్యక్షులు చంద్రమౌళి తగదన్నారు. గత వారం రోజులుగా ఆ దళిత కుటుంబాలు టెంట్ వేసుకొని నిరసన చేపడుతున్నటువంటి విషయాన్ని తెలుసుకున్న దేవరకొండ డివిజన్ మాలమహానాడు నాయకులు సోమవారం నిరసన కొనసాగిస్తున్న వారి వద్దకు వెళ్లి మద్దతు తెలిపారు. వారికి జరిగిన అన్యాయాన్ని ఎండగట్టారు. గుమ్మడవెల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 78లో గల 6 ఎకరాల 1 గుంట, సర్వేనెంబర్ 79లో 10 గుంటలు మొత్తం 6 ఎకరాల 11 గుంటల భూమిని 1959లో వారి భాగస్థులనుండి ముడుసు సుగుణయ్య ముడుసు అంజయ్య కొనుగోలు చేసి గత 60 సంవత్సరాలుగా అనుభవదారు కాలంలో ఉండి నేటి వరకు ఆ భూమిని సేద్యం చేసుకుంటూ అక్కడే జీవనం సాగిస్తూ ఉన్నారు. అదే భూమిలో వారి పూర్వీకుల సమాధులు ప్రస్తుతం వారు నివసిస్తున్నటువంటి గృహాలు కలిగి ఉన్నారు అని అన్నారు. గతంలో మండల ఎంఆర్ఓ, సర్వేర్ కొలతలు జరిపి, విచారణ చేసి సర్వే రిపోర్ట్‌లు, ఫీల్డ్ రిపోర్టులు కూడా ఇచ్చారు అని తెలిపారు. ఈ యొక్క భూమి దళితులకే చెందినదిగా పత్రాలు కూడా సమర్పించడం జరిగిందని తెలియపరిచారు. అన్ని హక్కులు ఆ భూమిపై దళితులకు చెందుతుందన్నారు. ఈ మధ్యకాలంలో ఇట్టి భూమి ఇతరులకు చెందినది అని కొందరు దళితుల సమాధులు, ఇళ్లను ధ్వంసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ దళితుల భూమి మార్పిడి జరగడంతో ప్రభుత్వ అధికారులు తక్షణం స్పందించి దళితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, భూతం సైదులు, జాగటి యాదగిరి, పెరుమాళ్ళ వినోద్ పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

మునుగోడు, మేజర్‌న్యూస్ : వ్యక్తి అదృశ్యమైన సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై చందా వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సింగారం గ్రామ పరిధిలోని నేరటోని గూడెంనికి చెందిన ఎంపల్ల లింగయ్య తండ్రి పెద్దయ్య వయసు 60 సంవత్సరాలు అను వ్యక్తి శనివారం రాత్రి మూడు గంటల సమయంలో ఇంట్లో వారికి చెప్పకుండా కట్టుబట్టలతో అదృశ్యం అయినాడని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని తెలిపారు.కుటుంబ సభ్యులు గ్రామాలు, బంధువులు వద్ద ఎక్కడ వెతికిన జాడ దొరకలేదని మా నాన్న ఆరోగ్యంగానే ఉన్నాడని కుటుంబ సభ్యులు తెలిపారాన్నరు. ఏంపళ్ల లింగయ్య పెద్ద కుమారుడు వేంపల్ల వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మహలక్ష్మీ పథకంను సవరించాలి

## - నల్ల నరేందర్



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : ఇటీవల కాంగ్రేస్ పార్టీ ప్రకటించిన "ఆరు గ్యారంటి"పథకాలలో భాగంగా మహలక్ష్మీ పథకంను తిరిగి సవరించాలని కోరుతు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమీటి ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యలయంలో వినతి పత్రంను ఇచ్చారు. ఈ సందర్బంగా జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్ మాటలాడుతు ఈనెల 9వ తేదిన కాంగ్రేస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ సౌకర్యంలో భాగంగా మహ లక్ష్మీ పథకంను ప్రారంబించారు. కాని ఈ పథకంను సవరించాలని,కేవలం తెల్లరేషన్ కార్డు ఉన్న వారికే ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తే భాగుంటుందని తెల్పారు. దిని వలన ఆటో వాళ్ళకు తీవ్ర నష్టం కలుగుతుందని వారికి ప్రతి నెల రూ॥3వేను ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమములో నాయకులు లింగాస్వామి,వినోద్ యాదవ్, శ్రీను యాదవ్,సంజీవ,రాకేశ్,శ్రీకాంత్,సాయి,నర్సింహ,తరుణ్ పాల్గోన్నారు.

# నందికొండ మున్సిపాలిటీలో అవిశ్వాస తీర్మానం



నాగార్జుసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో అవిశ్వాస తీర్మానం చేసినట్లు కౌన్సిలర్లు తెలిపారు. సోమవారం నందికొండ మున్సిపాలిటీకి చెందిన 12 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో చైర్మన్, వైస్ చైర్మన్ మినహా పది మంది సభ్యులు ఉండగా వారిలో ఒకరు అకాల మృతి చెందడంతో తొమ్మిది మంది కౌన్సిలర్లు నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ పాటిల్ కార్యాలయంలో సోమవారం కలిసి తమ అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ విషయంపై స్పందించిన అదనపు కలెక్టర్ హేమంత్ పాటిల్ మున్సిపాలిటీలో కౌన్సిల్ మీటింగ్ అనంతరం దీనిపై తగు నిర్ణయం తీసుకుంటానని అన్నారు. ఈ వినతి పత్రం అంద జేసిన వారిలో తిరుమల కొండ మోహన్ రావు, ఈర్ల రామకృష్ణ, శిరీష మోహన్ నాయక్, హిరేకార్ రమేష్, నిమ్మల ఇందిరా అన్నపూర్ణ, నాగమణి, శ్వేత పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## - అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : ప్రతి సోమవారం జరుగు ప్రజావాణి కార్యక్రమములో జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి వచ్చు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా స్దానిక సంస్దల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సొమవారం ప్రజల నుండి 10 ఫిర్యాదులను అందుకున్నారు. అందులో రెవిన్యూ శాఖకు సంబందించి 4,ఉపాధి కల్పన శాఖకు సంబందించి 3,జిల్లా పంచాయితి కార్యలయం,మత్స్యశాఖ,విద్యా శాఖకు సంబందించి 1 చోప్పున అందినట్టు తెల్పారు. ఈ కార్యక్రమములో జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, కలెక్టరేట్ సూపరిండెండెంట్ రామ్మూర్తి,జిల్లా అధికారులు పాల్గోన్నారు.



# ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి

**- దైవ చింతనతో మానసిక ప్రశాంతత - ఆరోగ్యానికీ, ఆధ్యాత్మికతకు అయ్యప్ప మాలధారణ..**

**- కన్నుల పండుగగా గొడుకొండ్ల శబరికొండ 17వ అయ్యప్ప స్వామి మహా పడిపూజ.. ఘనంగా రథోత్సవం..**

**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి**





చింతపల్లి, మేజర్‌న్యూస్ : శబరి కొండ మణికంఠ స్వామి దేవాలయంలో 17వ మండల పూజ ఘనంగా నిర్వహించారు. ఉదయము గణపతి హెూమము,, అయ్యప్పకు పంచామృతాలతో అభిషేకం, పదునెట్టాంబడికి పడి పూజ నిర్వహించారు. వందలాది మంది అయ్యప్పలు భక్తులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల .వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామంలో రిజర్వాయర్ ఎదురుగా ఉన్న శబరికొండ క్షేత్రంలో అయ్యప్ప స్వాములు ఘనంగా చేపట్టిన 17వ అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి పడిపూజ మహెూత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప,చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి ఆయన అన్నారు. అయ్యప్ప స్వామి కృపాతో సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదిం చాలని ఆయన ఆకాంక్షించారు. ఆధ్యాత్మికతో పాటు సన్మార్గంలో నడవడానికి అయ్యప్ప మాల ధారణ దోహదపడుతుందన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.పి.పి కొండూరు. భవానీ పవన్ కుమార్, అంగిరేకుల. గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండూరు .శ్రీనివాస్,మాస .భాస్కర్, అయ్యప్ప గుడి చైర్మన్ కనిగిరి. గోవర్ధన్ ,గురు స్వాములు,,శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మల్లోజు. జగన్ ,ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ . ప్రశాంత్ రెడ్డి,శ్రీనివాస్,భూపాల్ ,అయ్యప్ప స్వాములు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖులను, దాతలను, స్థలదాతను ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దెల .కృష్ణ ఈరోజు మహా పడిపూజ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం రథోత్సవం ఘనంగా నిర్వహించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**- జనవరిలో జాతీయ రహదారి చిట్యాలలో ఫ్లైఓవర్‌కు శంకుస్థాపన**

**- త్వరలో భువనగిరి-చిట్యాల నాలుగు లైన్ల రోడుకి శంకుస్థాపన**

**- నకిరేకల్ నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యం : వేముల**



చిట్యాల, మేజర్‌న్యూస్ : అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటగా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల, నార్కట్ పల్లి కి వస్తున్న సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి వెంకటరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో నకిరేకల్ లో గెలిపించి వేరేశం ను ఎమ్మెల్యేగా చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి అంటే ఎంటో చూపిస్తానని గత పది సంవత్సరాలు అధికారంలో లేకున్నా ప్రజల మధ్యే ఉన్నామన్నారు. చిట్యాలలో జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణంకి రూ. 65కోట్లతో జనవరి 2న టెండర్ స్టార్ట్ చేసి సంక్రాంతికి శంకుస్థాపన చేస్తానని అలాగే చిట్యాల-భువనగిరి రోడ్డు నీ త్వరలోనే రూ. 400కోట్లతో 4 లైన్ల రోడ్డుగా నిర్మాణం పనులకి త్వరలోనే శంకుస్థాపన చేస్తానన్నారు. చిట్యాల మున్సిపాలిటీ కి అధిక నిధులు ఇచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కట్టిన బిల్డింగ్ లే ఉన్నాయి. అప్పుడు ఎలాగైతే రెట్టింపు వేగంతో పనిచేసామో అంతకంటే ఎక్కువ రెట్టింపుతో పని చేసి నకిరేకల్ నియోజకవర్గంని అభివృద్ధి చేసుకుందామన్నారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ మంత్రి సహకారంతో నకిరేకల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఉత్తమ నియోజకవర్గంగా నకిరేకల్ ని తీర్చిదిద్దుతానన్నారు. ధర్మారెడ్డి పిల్లాయిపల్లి, ఉదయ సముద్రం పనులని మంత్రి సహకారంతో త్వరలోనే పూర్తి చేఇస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృషిచేసిన నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ్య,



కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పోకల దేవదాసు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, పట్టణ అధ్యక్షుడు జడల చిన్నమల యాదవ్, తాళ్ల వెల్లంల సర్పంచ్ లు జనగాం రవీందర్, అద్దెల నర్సిరెడ్డి, ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మయ్య, నాయకులు కంచర్ల వెంకటరెడ్డి,కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, రేమిడాల లింగస్వామి,జడల పూలమ్మ,నాయకులు శేపూరి యాదయ్య,ఎద్దులపురి కృష్ణ, అద్దుల లింగారెడ్డి, ఏర్పుల పరమేష్,జంపాల వెంకన్న,ఎస్.కె ఇబ్రహీం, కుక్కల మోహన్,పాల శివ,బోడ శీను,బోడ స్వామి,ఎండి ముభిన్,సల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అవగాహన సదస్సు



చిట్యాల, మేజర్‌న్యూస్ : ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం గురించి అవగాహన సదస్సు సోమవారం నాడు చిట్యాల పట్టణ కేంద్రం లో విజీఎస్ గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ హస్త కళాకారులు నైపుణ్యాలు సాధనాలను ఉపయోగించి ఆయా సాంప్రదాయ నైపుణ్యాలను ప్రవీణంగా ప్రదర్శించి వంశోద్ధారక సంప్రదాయమైన గురుశిష్య పరంపరను పరిష్కారం చేయడం ఈ పథకం యొక్క ప్రాథమిక లక్ష్యం. చేతివృత్తులు చేసే ప్రతి పేదవాడికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకం ద్వారా 18 చేతి వృత్తులు వారికి 5 రోజుల నైపుణ్య శిక్షణ ఇస్తూ సర్టిఫికెట్ ఇస్తూ రు/ 15000/ విలువ చేసే వృత్తి సామగ్రి ఇచ్చి 3 లక్షల రూపాయల వరకు 5 శాతం రుణ సదుపాయం ఎలాంటి పూచి కత్తు లేకుండా కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైల నరసింహ, గోలి ప్రభాకర్, గంజి గోవర్ధన్ మాస శ్రీనివాస్ పోట్లపల్లి నరసింహ గౌడ్, కన్నబోయిన మహలింగం పాల్గొన్నారు.

# పిఆర్టీయు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుంకరి భిక్షంగా గౌడ్



చిట్యాల, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయుల శ్రేయస్సే పిఆర్టీయు తెలంగాణ లక్ష్యమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ అన్నారు. ఆదివారం రోజు రంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన పిఆర్టీయు తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం లో ఓటింగ్ ద్వారా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా చిట్యాల మండలానికి చెందిన సుంకరి బిక్షం గౌడ్ ఘన విజయం సాధించి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బిక్షం గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం అలుపెరగని పోరాటం చేస్తానని త్వరలో అర్ధంతరంగా ఆగిపోయిన ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు సజావుగా జరిగేట్లు కృషి చేస్తానని, సిపిఎస్ రద్దు, 317 బాధితులకు న్యాయం జరిగేటట్లు పియార్టీయు తెలంగాణ కృషి చేస్తుందని తెలియచేసారు. ఈ సమావేశం లో రాష్ట్ర కమిటీ సభ్యులు గా చిట్యాల మండలం నుండి అసోసియేట్ అధ్యక్షులు -1 గా దంతూరి సైదులు గౌడ్, అసోసియేట్ అధ్యక్షులు -2 గా మల్లికార్జున్, ఉపాధ్యక్షులు గా కృష్ణమూర్తి లు ఎన్నిక కావడం జరిగింది. ఈసందర్భంగా వారికీ నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాదం బిక్షపతి, చిట్యాల మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలు రెబల్లె శరత్, బండ విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పంతంగి కరుణాకర్ గౌడ్, గరిశె అంజయ్య అభినందనలు తెలియచేసారు.

# ఆర్థిక సహాయం అందజేసిన అంతటి పారిజాత నరసింహ గౌడ్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల వేలిమినేడు గ్రామానికి చెందిన సోమవారం నాడు రూపని మహేష్ అనారోగ్యంతో మరణించగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశానుసారము మహేష్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,కాటం సత్తయ్య,ఏనుగు సుధాకర్ రెడ్డి,అంశల సత్యనారాయణ, గోలి మహేష్,నాతి గోపాల్,వరికుప్పల నర్సింహ,గుర్రం జంగయ్య,దేశబోయిన మల్లేష్, కూరకుల సురేష్,చిరగొని గణేష్,పబ్బు గిరి,వీరమల్ల మల్లేష్,మంకాల నర్సింహ, అరూరి శివ,గోలి నరేష్, దయాకర్,బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో రెండవ రోజుకు చేరిన ధనుర్మాస ఉత్సవాలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణంలోని వేంచేసి ఉన్న శ్రీ భూదేవి లక్ష్మీదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమైనయి, నేటికీ రెండవ రోజుకు చేరుకున్నాయి, సోమవారం తెల్లవారుజామున భక్తులు గోదాదేవి పల్లకి సేవతో,నగర సంకీర్తన నిర్వహించారు. శ్రీ భూదేవి లక్ష్మీదేవి సమేత చెన్నకేశవస్వామి వారికి అర్చకులు గోపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఆయన2వ పాశురాన్ని పఠించి ఈపాశురంలోని తాత్పర్యాన్ని అర్చకులు గోపి భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్,జెల్లా వెంకటేశం, మురళి, ఇంద్రారెడ్డి, కోంపల్లి సత్తయ్య,కమ్మి శెట్టి రాధకిషన్, శీల నాగభూషణం, నర్సింహా చారి, గంజి నరేష్ ,లవనం యాదయ్య, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## దత్తాయపల్లిలో మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన వెంకటేష్ గౌడ్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన గువ్వ రమేష్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ సోమవారం మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరిమర్శించి, అతని తండ్రి కీర్తి శేషులు కాంగ్రెడ్ ఎరుకల కుమార స్వామి గౌడ్ జ్ఞాపకార్థం 50 కిలోల బియ్యాన్ని మృతుని చిన్న కర్మ కొరకు కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకుల, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, దానబోయిన మల్లేశం, పిట్టల శ్రీనివాస్, దానబోయిన వెంకటేష్, గాజె యాదగిరి, దానబోయిన నర్సింలు, గువ్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల ఆధ్వర్యంలో సమావేశం : పోలే రవి



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మండల కేంద్రం లో తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పోలే రవి నాగార్జునసాగర్ నియోజక వర్గ అధ్యక్షులు లింగాల ప్రభాకర్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గానికి నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన జై వీరురెడ్డికి అభినందనలు తెలియజేస్తూ నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గంలో (మాల, మాదిగలకు) దళితుడైన బట్టి విక్రమార్క ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ ఆరోగ్యశాఖ మంత్రిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి దళిత సంఘాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో మంద తిరుపతయ్య. దళిత సంఘం నాయకులు. దళిత యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుకి అండగా నల్గొండ అంజి

### రైతుకు 10,000 రూపాయల ఆర్థిక సాయం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని సానబండలో చిలుముల నర్సింహా అనే రైతు తన సొంత వ్యవసాయ భూమి మరియు కౌలు భూమిలో పండించిన పత్తి పంటను తన ఎడ్ల కొట్టంలో నిల్వ ఉంచుకొనగ ఆదివారం రాత్రి దురదృష్టవాత్తు అనుమానాస్పదంగా ఎడ్ల కొట్టానికి నిప్పు అంటుకొని సుమారు 60 క్వింటాల్ పత్తి, ఎడ్ల బండి, బైక్ కాలి బూడిద కావడం జరిగింది. విషయం తెలుసుకున్న నల్గొండ అంజి రైతుకు అండగా నిలిచి పదివేల రూపాయల ఆర్థిక సాయం సోమవారం అందజేసినారు అనంతరం మాట్లాడుతూ అనుమానాస్పదంగా నిప్పు అంటుకున్న సంఘటనపై అధికారులు పూర్తి విచారణ జరిపి రైతుకు తగిన న్యాయం చేయాల్సిందిగా కోరినారు.



# ఆటో డ్రైవర్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

## – ఎండీ ఇమ్రాన్




భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ః ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో భాగంగా కాంగ్రేస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన "ఆరు గ్యారంటి"పథకాలలో భాగంగా మహిళలకు బస్‌లలో ఉచిత ప్రయాణ కల్పించడంతో,ఆటో డ్రైవర్‌లు తమ ఉపాధిన కోల్పోవడం జరుగుతుందని,అందుకు వారికి మానవాత దృక్పదంతో ఆలోచించి ప్రతి నెల రూ॥10వేల ను అందించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఇండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్బంగా వారు మాటలాడుతు ఆటో నడుపుతున్న వారు ప్రతి రోజు 200 నుండి 300 రూ॥లను అర్జిస్తుంటే,మహిళలకు ఉచిత ప్రయాణంలో వారి జీవనోపాధిని కోల్పోతున్నారని,తెచ్చిన ఫైనాన్స్‌లను కట్టలేక పోతున్నారని,అందకే వారి కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. భువనగిరిలో ఆటోలకు పార్కింగ్ స్దలంను కూడ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా అద్యక్షులు రాములు,సభ్యులు సామల శోభన్ బాబు,నాయకులు నర్సింహ,మట్ట కుమార్,నరేష్ తదితరులు పాల్గోన్నారు.



**మునగాల :** ఆటో డ్రైవర్ లకు ఉపాధి కల్పించాలని మహా లక్ష్మి మహిళా ఉచిత బస్సు ప్రయాణం తో నష్ట పోతున్నారని బిఆర్ఎస్ నాయకులు, మునగాల పిఏసిఎస్ ఛైర్మన్ కంది బండ సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్,సిఐటియూ జిల్లా అధ్యక్షులు రాంబాబులు అన్నారు. సోమవారం మునగాల లో ఆటో యూనియన్ ఆధ్వర్యం లో డ్రైవర్ లు నిర్వహించిన ర్యాలీ లో వారు మట్లాడారు. స్వయం ఉపాధి కోసం వేల రూ.ల బ్యాంకు అప్పులతో,బయట ఫైన్సాన్ లో ఆటో లు కొనుగోళు చేసిన ఆటో డ్రైవర్ లకు రోజు వారి ఆదాయం పోయిందని వారికి ప్రభుత్వం నెలకు 12 వేలు బృతి ఇవ్వాలని కోరారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజా ర వాణా లో కీలక పాత్ర పోషిస్తున్న ఆటో డ్రైవర్ లను ఆదుకోవాల్సిణ భాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ జానిమియా, ఉపాధ్యక్షుడు మేడిపల్లి సతీష్,కోశాధికారి గంధం నారాయణ, పలువురు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# అవకతవకలకు పాల్పడిన సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలి

## – జహంగీర్

భువనగిరిరూరల్ మేజర్‌న్యూస్ః భువనగిరి మండల పరిదిలోని గౌస్ నగర్ గ్రామానికి చెందిన జహంగీర్ అనే వ్యక్తికి సంబందించిన భూమిని రికార్డులలో తక్కువ చూపించిన,గ్రామ పంచాయితీ కార్యదర్శి అబ్బురి శ్రీనివాస్ అవకతవకలకు పాల్పడుతున్నాడని డిపిఓ సునంద అధికారికి ఫీర్యాదు చేయగా,అందుకు డిపిఓ ఎంపిఓను నివేదికలను తెపించుకుని పరిశీలించి సెక్రటరీ అవకతవకలకు పాల్పడినట్టు నిర్దారణ చేయడం జరిగినదని జహంగీర్ తెల్పారు. అయిన నేటికి 5 నెలలు గడుస్తున్న సెక్రటరీపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. సెక్రటరీకి అనుకులంగా మాటలాడుతున్నారని ఆరోపించారు. అ అధికారిపై కూడ శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.



# రామజన్మ భూమి అయోధ్య నుండి గుండాలకు చేరుకున్న అక్షింతలు



గుండాల, మేజర్‌న్యూస్ ః మన తెలంగాణ గుండాల రాములవారి జన్మస్థలం అయోధ్యలో రామ మందిరం నిర్మాణంలో భాగంగా ప్రతి ఇంటి నుండి విరాళాలు మట్టిని సేకరించి అయోధ్యకు పంపించాము. జనవరిలో ప్రారంభమవుతున్న శ్రీరామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా భారతదేశంలో ప్రతి ఇంటికి అక్షింతలు దాంతోపాటు సీతారామల వారి ఫోటో ప్రతి ఇంటికి పంపిణీ చేయాలనే ఉద్దేశంతో గుండాల మండల కేంద్రానికి అక్షింతలు రావడంతో విశ్వహిందూ పరిషత్ కార్యకరతలు భజన భక్తి మండలి ఆధ్వర్యంలో కోలాటం, భజన, భక్తి కీర్తనలతో మండల కేంద్రంలోని సాయిబాబా గుడి వరకు అక్షింతలు తెచ్చిన పాత్రలు నెత్తిన మోసుకోని వచ్చి సాయిబాబా గుడిలో భద్రపరిచారు. కొద్ది రోజుల్లో ఇంటింటికి పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద పడి శాల సర్పంచ్ రావుల మల్లేష్, గుండాల మండల ఎంపిటిసి కుంచాల సుశీల, గుండాల మండల నిర్మాణ కమిటి మండల ఇంచార్జ ఆరే లక్ష్మణ్ బీజేవైఎం గగుండాల మండల ఆలేను అసెంబ్లీ కో కన్వీనర్ పింగిలి విజయ్‌భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# రేపాల లక్ష్మీ నరసింహా స్వామి, వేంకటేశ్వర స్వామి, శివాలయ, ఆంజనేయ స్వామి ఆలయాల ఛైర్మన్‌ల ఎంపిక









మునగాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రేపాల లక్ష్మీ నరసింహా స్వామి,వేంకటేశ్వర స్వామి,శివాలయ,ఆంజనేయ స్వామి ఆలయాల ఛైర్మన్ లను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యం లో సోమవారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. లక్ష్మీ నరసింహా స్వామి దేవ స్థానం ఛైర్మన్ గా సారిక చిన్న రామయ్య, వెంకటేశ్వరస్వామి దేవ స్థానం ఛైర్మన్ గా గండు జితేందర్,ఆంజనేయ స్వామి ఛైర్మన్ గా మేక నరేందర్ రెడ్డి, శివాలయ ఛైర్మన్ గా మెరుగు ముత్తయ్యలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధర్బంగా నూతనంగా ఎన్నికైన ఛైర్మన్ లు మాట్లాడుతూ గ్రామంలో అందరి సహాకారం తో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




పది అవార్డులు అందుకున్న అన్నమయ్య కళాసమితి గండేపల్లి సుమలత ఆదివారం హైదరాబాదులో బషీర్బగ్ లోని భారతి విద్యాభవన్ మయూరి ఆర్ట్ టాలెంట్ ఆఫ్ ది ఇయర్ 2023 టెన్త్ రికార్డు అనే కార్యక్రమంలో పాల్గొని 10 అవార్డులు అందుకున్నారు. 290 మంది పాల్గొన్నారు. 90 నిమిషాలలో 19 గ్రూపులు 19 కేటగిరి నాన్ స్టాఫ్ రికార్డు విశ్వం, వ ండర్ బుక్, జై ఇండియన్, తెలుగు బుక్ ఇండియా బుక్, సీనియర్స్ బుక్, కోహినూర్, గోల్డెన్ స్టార్, స్టేట్స్ బుక్స, కార్యక్రమం నిర్వహించారు. అందులో నకిరేకల్ అన్నమయ్య కళా సమితి గండేపల్లి సుమతి శిష్య బృందం పది అవార్డులు సాధించారు. డాక్టర్ లయన్ వెంకట, సాయి, భింగి, నరేంద్ర, డాక్టర్ సుభాషిని, సాయి ప్రియ, మయూరి రాధా అవార్డులు అందజేశారు.

# నకిరేకల్‌కు అయోధ్య రాముని అక్షింతలు



నకిరేకల్, మేజర్‌న్యూస్ః జనవరిలో అయోధ్యలో పునః ప్రారంభించనున్న శ్రీరాముని తలంబ్రాలు ఆదివారం నల్లగోండ నుండి నకి రేకల్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయానికిచేరుకోగా సోమవారం అయ్యప్ప దేవాలయం నుండి భక్తులు శ్రీరామ కీర్తనలతో ఉరేగింపుగా స్థానిక గీతా మందిర దేవాలయానికి తీసుకువెళ్ళారు. అనంతరం ఈ శ్రీరాముని అక్షింతలను నకిరేకల్‌లోని ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి చేరవేసేలా కార్యక్రమన్ని ఏర్పాటు చేస్తున్నట్లు భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ పట్టణ ప్రముకులు,మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మ నాన్న గురువు పద్యార్చన



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ః నల్లగోండ జిల్లా శాలిగౌరారం మండలం మనిమద్దె జడ్పి స్కూల్ విద్యార్దులు రచయిత చిగురుమళ్ళ శ్రీనివాస్ వ్రాసిన అమ్మ నాన్న గురువు పద్యార్చన చేశారు. సోమవారం ప్రపంచ వ్యాప్తంగా 10 లక్షల మంది విధ్యార్ధులు వివిధ పాఠశాల్లో పద్యార్చన చేశారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా తో పాటు 100 దేశాలలోని సమన్వయంతో వందే విశ్వమాతరం పేరుతో చిగురుమళ్ళ శ్రీనివాస్ 100 దేశాలలో నిర్వహిస్తున్న శాంతి సద్భవ యాత్రలో భాగంగా అన్ని పాఠశాలల్లో అమ్మ నాన్న గురువు అద్యార్చన కార్యక్రమాన్ని విద్యార్ధులు చేస్తున్నారు. అందులో భాగంగానే మనిమద్దె పాఠశాలలోని 15 మంది విధ్యార్థులు కంఠస్థంతో సామూహికంగా పద్యార్చన గానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తె లుగు పండిట్ పద్య సమన్వయ కర్త మారోజు వెంకటాచారి మాట్లాడుతూ విద్యార్ధులకు అమ్మ నాన్న గురువు పెద్దల పట్ల గౌవరం పెంచడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వెంకట రమణ రెడ్డి, ఉపాధ్యాయులు సైదులు, సైదయ్య, వెంకట రెడ్డి పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గోదాసు పృథ్వీరాజ్ టీపిసిసి మాజీ కార్యదర్శి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : రోడ్డు భవనాల శాఖ, సినిమా ఆటో గ్రాఫి మంత్రి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మొదటిసారిగా నల్గొండ జిల్లాకు విచేసిన సందర్భంగా, టీపీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు. పృథ్వీరాజ్%శ్రీ% మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి శాలువాతో సత్కరించి పూల బోకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## పాస్టర్ వి.ఏసయ్య





కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : కెఆల్‌ఆర్ కాలనీలో బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వి ఏసయ్య ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ వి ఏసయ్య మాట్లాడుతూ ఏసుక్రీస్తు దివ్య సందేశాన్ని భక్తులకు వివరించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. బొల్లికొండ కోటయ్య, జగ్గు నాయక్, జాన్, సభ్యులు పాల్గొన్నారు.

# 108 కలిశాలతో ఆవుపాలతో గంధం, విభూతితో అభిషేకం





భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ః శ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయం శబరి నగర్‌లో మండల కాల పూజలో భాగంగా సోమవారం సుబ్రహ్మణ్య స్వామి షష్టి సందర్భంగా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఉదయం గణపతి హోమం, వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ,108 కలిశాలతో ఆవుపాలతో గంధం, విభూతి అత్యంతం వైభంగా ఆభిషేకం నిర్వహించినారు. సుబ్రహ్మణ్య స్వామికి కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం దాతలుగా జడల మల్లిఖార్జున లక్ష్మి, చెన్న రాజు గీత,పంజాల సతీష్ గౌడ్ శ్రీలత,ఉట్కూర్ భాస్కర్ నాగమణి, గుడిమేట్ల సంగమేశ్వర రావు సౌజన్య, బసవరాజు రాగ రామారావు రాధా,ఆలయ చైర్మన్ బెలిదె వెంకటేశ్,అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు,సెక్రటరీ దిడ్డి సత్యం,ఆలయ ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, ఆర్గనైజ్ సెక్రటరీ ఇరుకుల రామకృష్ణ,మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, చింత రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలదారులకు అన్నదానం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి మాలదారుల నిత్య అన్నదానం కార్యక్రమంలో భాగంగా సోమవారం అయ్యప్ప మాలదారులకు సందగళ్ల నాగరాజు, బర్మ శివ శంకర్, గుత్త సాయి చరణ్ (శివమ్ ట్రేడర్స్) వారు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నదానం చేయడం మా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్ గౌడ్, తొర్పునూరి నర్సింహ గౌడ్, సవుడోజు మల్లేష్ చారి, కళ్లెం నాగరాజు గౌడ్, చేవగొని మహేష్ గౌడ్,బత్తుల మల్లేష్ గౌడ్, చెరుకు రాము, వంగూరి శ్రీను, కొత్తోజు వెంకట్ చారి,పొల్దాస్ రాజేష్, చేవగొని గణేష్, తొర్పునూరి రవి గౌడ్, సన్నిదానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయములో నిత్య అన్నదాన కార్యక్రమములో భాగంగా సోమవారం అమృతం వెంకటేశం - లక్ష్మి దంపతులు వారి కుమారుడు అమృతం మహేష్ అయ్యప్ప స్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలధారులకు అన్న దానము నిర్వహించడము మా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్, మాజీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి, తూర్పాటి శంకర్ గురుస్వామి, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, డాక్టర్ సుమన్ కళ్యాణ్, పెద్ద గొని రమేష్ గౌడ్, అంతటి రాము, గుత్తికొండ సుధీర్, తొర్పునూరి నాగరాజు, పల్సాం రాజేష్, మాదాని సంపత్, జిట్ట కృష్ణ, బొడ్డు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అనుమానస్పదంగా ఎడ్ల కొట్టానికి నిప్పు 8 లక్షల ఆస్తి నష్టం

**- అనుమానస్పదంగా ఎడ్ల కొట్టానికి నిప్పు 8 లక్షల ఆస్తి నష్టం**

**- ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి**

**- మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు**

మునుగోడు, మేజర్‌న్యూస్ : అనుమానస్పదంగా ఎడ్ల కొట్టానికి నిప్పంటుకొని పత్తి పూర్తిగా దగ్ధం అయిన సంఘటన మండలంలో ఆదివారం రాత్రి చోటు చేసు కుంది. స్థానికులు, సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని సానబండకు చెందిన నిరుపేద కౌలు రైతు చిలుముల నర్సింహ తండ్రి రాజయ్య అనే రైతు తన వ్యవసాయ భూమిలో మరియు కౌలు భూమిలో పండించిన పత్తినీ సుమారు 70 కింటాలు తను పెట్టిన పెట్టుబడి వెళ్ళడానికి సరైన మద్దతు దర కొరకు తన వ్యవసాయ భూమిలోని ఎడ్ల కొట్టంలో నిల్వ ఉంచి పత్తి రేటు కోసం ఎదురు చూసినాడు.కానీ దురదష్టవశాత్తూ ఆదివారం రాత్రి ఒంటి గంట సమయంలో అనుమానస్పదంగా ఎడ్ల కొట్టానికి నిప్పు అంటుకొని పత్తి పూర్తిగా కాలిపోవడంతో పాటు గుడిసెలో ఉన్న ఎడ్ల బండి, బైక్ పూర్తిగా కాలిపోవడం వలన దాదాపు 8 లక్షల రూపాయలు అస్తి నష్టం జరిగినట్లు తెలిపారు.దీంతో రైతు చిలుముల నర్సింహ కన్నీరు మున్నీరు అవుతూ అప్పులు చేసి భూమినీ కౌలు తీసుకొని పండించిన పత్తి పంట మరియు వ్యవసాయ పనిముట్లు మొత్తం కాలిపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలన్నారు. ఈ సంఘటనపై స్థానిక సర్పంచ్ స్పందించి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ చిలుముల నరసింహ అనే రైతు అప్పులు చేసి తన



సొంత భూమి, కౌలు భూమిలో పండించిన పత్తి పంట వ్యవసాయ పరికరాలు, బైకు పూర్తిగా కాలిపోవడంతో విగతా జివిగా మారిడాన్నారు. దిక్కుతోచని స్థితిలో ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి చిలుముల నర్సింహ రైతును ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఆటో కార్మికుల జీవనోపాది దెబ్బ తీయవద్దు అని కోరుతూ ఆటోల ర్యాలీ

రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఆటో డ్రైవింగ్ జీవనోపాదిగా బ్రతుకుతున్న కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు అన్నారు. మహిళలకు ఆర్.టి.సి బస్సుల్లో ఉచిత ప్రయాణం మూలంగా ఆటో కార్మికులకు ఉపాది కోల్పోతుండటంతో సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆటో కార్మికులు ఆటోలతో బారీ ర్యాలి నిర్వహించి,రోడ్డుపై నిరసన వ్యక్తం చేసి స్థానిక తహసీర్థార్ కార్యాలయం ముందు దర్నా నిర్వహించి అనంతరం తహసిర్థార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం అందజేశారు. ఆనంతరం ఆయన మాట్లాడారు, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాల మూలంగా ఆటో వృత్తిపై ఆదారపడే కార్మికుల కుటుంబాలు రోడ్డునపడ్డాయన్నారని. ఆటోల్లో ప్రయాణాలు తక్కువవ్వడంతో రోజు కనీసం కూలీ ఎల్లక,ఇఎంఐ లు కట్టలేక కుటుంబ పోషణ బారమై కార్మికులకు దిక్కు తోచని స్థితి నెలకొన్నదని. వెంటనే ప్రభుత్వం ఆటో కార్మికులకు నెలకు 12 వేల రూపాయలు బృతి కల్పించి ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గోర్గె సోములు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య,సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,గన్నెబోయిన విజయభాస్కర్,ఆటో కార్మికులు బచ్చ రాములు, బందారపు శ్రీను,రాస రమేష్,నోముల యాదయ్య,పోచయ్య,సామ గోపాల్ రెడ్డి, నర్సింహ్మా, హరిష్,మొటె లక్ష్మణ్, మల్లేషం,నాగరాజు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సు నడపాలని కోరుతూ వినతి

## సిరిపురం గ్రామ సర్పంచ్, అప్పం లక్ష్మీ నర్సు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని లక్ష్మాపురం నుండి వయా రామన్నపేట సిరిపురం పోచంపల్లి మీదుగా హైదరాబాద్ వరకు ఆర్టీసీ బస్సు నడపాలని కోరుతూ, సిరిపురం గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు సోమవారం నార్కట్ పల్లిలోని ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటమ్మకు, డిపో సూపర్డెంట్, నర్సింహాకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు మాట్లాడుతూ ఇంతకు ముందు ఉన్న లక్ష్మాపురం బస్సును

# మంత్రి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రి తెలంగాణ రాష్ట్ర రోడ్లు-భవనాలు మరియు సినిమాటోగ్రఫీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మొదటి సారిగా నల్లగొండ పట్టణంనకు విచ్చేస్తున్న సందర్భంగా నాయకులు,కార్యకర్తలు భారి ఎత్తున్న పట్టణంలో ర్యాలీ తీసినారు. ఈ విజయోత్సవ సభలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి కూడ పాల్గోన్నారు.

# ఎంపీపీ అవినీతి, అక్రమాల పై కలెక్టర్‌కు ఫిర్యాదు








కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ ఎంపీపీ తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని పలు అంశాల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డట్లు జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలంతా కలిసి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తారక రామా షాపింగ్ కాంప్లెక్స్‌కు ప్రభుత్వానికి నామమాత్రపు అద్దెలు చెల్లిస్తూ, బయట అక్రమంగా అద్దెలు వసూలు చేసినట్లు ఆరోపించారు. జనరల్ ఫండ్, ఎస్ఎఫ్‌సీ ఇతర నిధులను ఏకపక్షంగా నిబంధనలకు విరుద్ధంగా వినియోగించినట్లు ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు. ఫిర్యాదు పత్రం కలెక్టర్‌కు అందజేసిన వారిలో జడ్పీటీసీ కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మల్లెల రాణి, ఎంపీటీసీలు క్రాంతి కుమార్, కలకొండ సౌజన్య, లిక్కి గురవమ్మ, శంకరశెట్టి కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, సాదినేని లీల అప్పారావు, మల్లెల పుల్లయ్య, మల్లెల బ్రహ్మయ్య ఉన్నారు.

# వ్రత నియమాలను చెప్పిన గోదాదేవి

## వైయత్తు వాల్‌వీర్ ఘల్ నియమాలను వివరించిన దవస్థాన ఈవో గుజ్జుల కొండారెడ్డి



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ః సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని అత్యంత పురాతనమైన ఆలయం శ్రీవేణుగోపాల సీతారామస్వామి దేవాలయంలో వ్రత నియమాలను చెప్పిన గోదాదేవి, ధనుర్మాసం ప్రవేశించి రెండవ రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం వేకువ జాముల గోదా అమ్మవారిని పూలమాలలతో అలంకరించి మండపంలో పూజలు జరిపించారు. భక్తులు ఆచరించవలసిన నియమాలను"వైయత్తు వాల్ వీర్ ఘల్" పాశురంలో పూలను ధరించడం, పాలు పెరుగు ఆహారంగా తీసుకోమని, కఠోర నియమానికి పాటిస్తామని నేటి పాశురములో తెల్పింది. ఉదయం విష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలతో పూజలు జరిపి గోదాదేవిని పల్లకిలో దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేపించి, స్థానచార్యులు శ్రీనివాసచార్యులు ముకుంద మాల శ్లోకాలను పటిస్తూ దివిటీలతో పల్లకి సేవ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణ అధికా గుజ్జుల కొండారెడ్డి, సిబ్బంది, శ్రీనివాస్, అర్చకులు నరసింహాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



మోత్కూర్, మేజర్‌న్యూస్ ః తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ను సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పురుగుల నర్సింహ, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎండి. సమీర్, ఎండి జానీ, ఎండి ఖలీల్, సోమలింగాచారి, ప్రకాష్ రెడ్డి, నగేష్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు... అడ్డగూడూరు మండలం ధర్మారంకు ఎమ్మెల్యే గా ఎన్నికై తొలిసారి ఆయన స్వగ్రామమునకు వచ్చిన మందుల సామేల్ ను మోత్కూర్ మున్సిపల్ కో..ఆప్షన్ సభ్యురాలు పొలినేని ఆనందమ్మ, గ్రంథాలయ వైస్ చైర్మన్ పొలినేని స్వామిరాయుడు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి 7 గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి 8 గంటల 15 నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 36,38,327.

# తొలిసారి జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి తొలిసారి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొని చర్చించడం జరిగినది. నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సినిమాటోగ్రాఫి మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ జిల్లా కలెక్టర్ కర్ణన్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలయజేసిన యువజన కాంగ్రెస్ నాయకులు



తిరుమలలగిరి, మేజర్‌న్యూస్ ః సోమవారం నాగార్జునసాగర్ నియోజకవర్గం నుండి భారీ గెలుపొంది ఎమ్మెల్యే జయవీర్‌ను యువజన కాంగ్రెస్‌నాయకులు హైదరాబాద్ లో వారి నివాసంలో మర్యాదగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుందూరు జయవీర్ కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, జిల్లా నాయకులు శివాజీ నాయక్, రమావత్ వీరాసింగ్ నాయక్, హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సన్మానించిన దేప శ్యాంసుందర్



చౌటుప్పల్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చౌటుప్పల్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ సోమవారం తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి చౌటుప్పల్ మండల ముదిరాజు సంఘం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

# వంద రోజుల్లో ఆరుగ్యారెంటీలను అమలు చేస్తాం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి అయ్యాక తొలిసారి సొంత జిల్లాకి వెళుతుండడంతో చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం వద్ద అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, నారాయణపురం ఎంపీపీ ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల మున్సిపాలిటీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహా గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాత్రికేయులతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రచారంలో చెప్పిన విధంగానే ఉమ్మడి నల్గొండలో 11 స్థానాలు గెలుచుకొని చూపించామన్నారు. డిసెంబర్ మూడున అసలైన తెలంగాణ వచ్చిందన్నారు. ముఖ్యమైన శాఖలు జిల్లా మంత్రుల దగ్గరే ఉన్నాయని, నల్గొండ జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి పూర్తి చేసి చూపిస్తామని తెలిపారు. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయమని, వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు.

